నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

ఆదివారం 17 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 17, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 8

## నారసింహావతారంలో భద్రాద్రి రామయ్య

- రామాలయంలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు
- నాలుగో రోజూ స్వామివారిని దర్శించి తరించిన భక్తులు
- విద్యుత్‌దీపాలంకరణలో రామాలయం
- కలియుగ వైకుంఠంగా భద్రాద్రి పట్టణం

-మధ్య పేజీలో..



నారసింహావతారంలో దర్శనమిస్తున్న భద్రాద్రి రామయ్య

# బియ్యం ధరలకు రెక్కలు

- గతేడాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం తక్కువ
- సాగునీటి కొరతతో ఈసారి తగ్గిన ధాన్యపు దిగుబడులు
- ఒక్కనెలలోనే క్వింటాకు రూ.500 నుంచి రూ.800 వరకు పెంపు
- పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

వర్షాభావ పరిస్థితులు.. సాగర్ ఎడమ కాల్వకు తక్కువ మొత్తంలో సాగు జలాలు.. తుపాన్ ప్రభావం.. తక్కువ మోతాదులో ధాన్యం దిగుబడులు.. ఇలా కారణం ఏదైతేనేం.. బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి.. అమాంతం పెరిగి ఆకాశాన్నంటుతున్నాయి.. ధరలు గరిష్ఠంగా రూ.800 వరకు పెరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. వానకాలంలో రైతులు జిల్లావ్యాప్తంగా 3,10,000 ఎకరాల్లో వరి సాగు చేయగా ఈ ఏడాది 2,83,000 ఎకరాల్లో మాత్రమే సాగు చేపట్టారు. క్వింటా హెచ్‌ఎంటీ రకం బియ్యానికి ప్రస్తుతం మార్కెట్‌లో రూ.5,000 ధర పలుకుతున్నది. అలాగే రా బియ్యం క్వింటాకు రూ.4,700 నుంచి రూ.4,800 వరకు డిమాండ్ ఉన్నది.

*- ఖమ్మం, డిసెంబర్ 16*

-మధ్య పేజీలో..




## సింగరేణి రక్షణకు ప్రాధాన్యమివ్వాలి

- చిత్తశుద్ధితో పనిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చవచ్చు..
- ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి
- కొత్త రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టాలి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

8వ పేజీలో..



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

## క్రీడాకారులకు పుట్టినిల్లు బోనకల్లు

- అద్భుతంగా రాణిస్తున్న మండల విద్యార్థులు
- 9మందికి ఇంటర్నేషనల్ స్టార్ ఆఫ్ ఇండియా అవార్డు
- పేద కుటుంబాల్లో మెరుస్తున్న ఆణిముత్యాలు
- పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు
- ఉత్తమ తర్ఫీదునిస్తున్న కోచ్ అమరేశు లింగయ్య

మధ్య పేజీలో..

‘మనం ఒక్కరం తలుచుకుంటే ఏమవుతుంది..?’ అని నిరాశావాదంతో ఆలోచిస్తారు కొందరు.. కానీ.. ‘మనం వేసే ఒక్క అడుగైనా కొంతమందికైనా వెలుగు బాట అవుతుంది..’ అని ఆలోచిస్తారు ఆశావహులు. అలాంటి కోవకు చెందిన వారే ముష్టికుంట్లకు చెందిన అమరేశు లింగయ్య. ఆయన స్వతహాగా క్రీడాకారుడు. బాల్ బ్యాడ్మింటన్ అంటే ఆయనకు అమితమైన ప్రేమ. క్రీడాకారుడిగా ఎన్నో అవార్డులు, బహుమతులు అందుకున్నారు. అయినా.. ఆయన దాహం తీరలేదు.. తాను ఎదగడమే కాక మరికొందరు బాలబాలికలను క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. మరికొందరు మిత్రులతో కలిసి 1996లో బోనకల్లులో ‘శాంతి స్నేహ యూత్’ ఏర్పాటు చేసి ఇప్పటి వరకు ఎంతోమందిని బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. ఇక్కడ తర్ఫీదు పొందిన వారెందరో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తాచాటారు. ఆ విజయ ప్రస్థానంపై ‘నమస్తే’ ప్రత్యేక కథనం.

– మధిర, డిసెంబర్ 16



శిక్షణ పొందుతున్న క్రీడాకారులు (ఫైల్)

## ప్రజల పక్షాన నిలబడదాం..

- క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు అండగా ఉందాం..
- కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలును క్షుణ్ణంగా గమనిద్దాం..
- బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

8వ పేజీలో..



నాయకులతో చర్చిస్తున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య